పేద కుటుంబాలకు ఎంతో మేలు

➡ సంతోషంగా ఉంది



ఈ బాలిక పేరు టి.మరియమ్మ. పొదలకూరు పట్టణంలోని కేఆర్ఆర్ కాలనీలో నివాసం ఉంటోంది. కుల, నివాస, జనన ధ్రువీకరణ పత్రం ఒక్కరోజులోనే అందుకుంది. వలంటీర్ బాలిక ఇంటికి వెళ్లి అవసరమైన సర్టిఫికెట్ల కోసం ఆరాతీసి నమోదు చేయించారు. ఫలితంగా జగనన్న సురక్ష క్యాంప్‌లో సర్టిఫికెట్లను అందజేశారు. పత్రాలు తీసుకోవడం సంతోషంగా ఉందని మరియమ్మ హర్షం వ్యక్తం చేసింది.

➡ రూపాయి ఖర్చు లేదు



ఈమె పేరు తాటిబోయిన నాగమణి. పొదలకూరు పట్టణంలోని కాకాణి నగర్లో నివాసం ఉంటోంది. జగనన్న సురక్షలో భాగంగా కుల, నివాస, జనన ధ్రువీకరణ పత్రాలను క్యాంప్‌లో అందుకుంది. రూపాయి ఖర్చు లేకుండా సర్టిఫికెట్లను అందుకోవడం సంతోషయంగా ఉంద నాగమణి పేర్కొన్నారు.



ముత్తుకూరు: బ్రహ్మదేవిలో సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

పొదలకూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు వక్తలు అన్నారు. పొదలకూరు బిట్-3, బిట్-1 సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష క్యాంప్‌లను తహసీల్దార్ కె.వీరవసంతరావు, ఎంపీడీఓ నగేష్ కుమారి నిర్వహించారు. నోడల్ అధికారులుగా ఈఓపీఆర్డీ నరసింహారెడ్డి, ఏఓ ఎ.వాసు వ్యవహరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బిట్-3 సచివాలయ పరిధిలో మండలంలోనే అత్యధికంగా సర్టిఫికెట్లను అందజేస్తున్నట్టు తెలిపారు. బిట్-1 క్యాంప్‌లో ఎంపీడీఓ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రూపాయి ఖర్చు లేకుండా సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సెక్రటరీలు ఎస్కే అల్లాభక్షు, వంశీ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఎస్కే షాకీరా బేగం, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, ఎస్కే ఖాదర్, వార్డు సభ్యులు కండే వాసు, భాస్కర్, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మడమనూరులో..

మనుబోలు: మండలంలోని మడమనూరు గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీఏసీఎస్ అధ్యక్షుడు మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అండతో ప్రతి పేదవాడికి మేలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, సర్పంచ్ జానకమ్మ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శివకృష్ణయ్య, డీటీ శ్రీకాంత్‌రెడ్డి, ఈఓపీఆర్డీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండూరు రామచంద్రారెడ్డి, జనార్దనరెడ్డి, పసుపులేటి రవి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మదేవిలో..

ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవిలో మంగళవారం సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 20 మంది వలంటీర్లు 1,165 కుటుంబాలను సర్వే చేశారు. వీరికి అవసరమైన 1,352 పనులు పూర్తి చేసి సర్టిఫికెట్లు అందజేశారు. సచివాలయం-2లో 12 మంది వలంటీర్లు 650 కుటుంబాలను గుర్తించారు. వీరికి అవసరమైన 520 పనులు పూర్తి చేసి సర్టిఫికెట్లు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రత్యూష, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, జెడ్పీటీసీ సభ్యుడు బందెల వెంకటరమణయ్య, సర్పంచ్ సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో..

తోటపల్లిగూడూరు: మండలంలోని పాపిరెడ్డిపాళెం, మాచర్లవారిపాళెం సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జేసీఎస్ మండల కన్వీనర్ సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జెడ్పీటీసీ సభ్యులు ఎంబేటి శేషమ్మ, వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసులునాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యులు రాయపు శీనయ్య, కైలాసం గోపి, నాయకులు ప్రకాష్‌రెడ్డి, నెల్లూరు లక్ష్మణ్, కదురు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు: బిట్-1 సచివాలయంలో సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీటీసీ నిర్మలమ్మ

సమస్యల పరిష్కారం

బుచ్చిరెడ్డిపాళెం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని 4వ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షకీలా బేగం, నస్రీన్, నాయకులు చాందిని, అల్లాభక్షులు పాల్గొన్నారు.

కళయకాగోళ్లులో..

మండలంలోని కళయకాగోళ్లు సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ సుధీర్ పాల్గొన్నారు.

కనుపూరులో..

వెంకటాచలం: మండలంలోని కనుపూరు గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు తహసీల్దార్ కృష్ణ, మండల వైస్ ఎంపీపీ పచ్చబట్ల మస్తానయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ మండల వెంకటశేషయ్య, సర్పంచ్ నాటకం శ్రీనివాసులు చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వెంకటశేషయ్య మాట్లాడుతూ అన్నీ వర్గాల ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలనే ఆలోచనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష శిబిరంలో ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



టీపీగూడూరు: సర్టిఫికెట్ అందజేస్తున్న నాయకులు, అధికారులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఇందుకూరుపేట: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడంతోపాటు, సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీపీఓ సుస్మితారెడ్డి అన్నారు. మండలంలోని మైపాడు-2, కొరుటూరు సచివాలయాల్లో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రెండు గ్రామాల్లో 1,170 సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు ఈఓపీఆర్డీ వసుంధర తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుబ్బయ్య, డీటీ బషీర్, కొరుటూరు సర్పంచ్ కృష్ణవేణి, స్థానిక నాయకుడు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పంపిణీ

కోవూరు: జగనన్న సురక్ష కింద పడుగుపాడు సచివాలయం -2 పరిధిలో పలురకాల ధ్రువీకరణ పత్రాలను మంగళవారం తహసీల్దార్ పద్మజ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, భాస్కరరెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్,. పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



వెంకటాచలం: సర్టిఫికెట్ అందజేస్తున్న తహసీల్దార్, జేసీఎస్ మండల కన్వీనర్



బుచ్చిరెడ్డిపాళెం: ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న కౌన్సిలర్లు



ఇందుకూరుపేట: కొరుటూరులో సర్టిఫికెట్లను అందజేస్తున్న డీపీఓ



పొదలకూరు: బిట్-3 సచివాలయంలో సర్టిఫికెట్ అందజేస్తున్న ఉప సర్పంచ్



మనుబోలు : సర్టిఫికెట్ అందజేస్తున్న నాయకులు

పవన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



మనుబోలు: నిరసన తెలుపుతున్న వలంటీర్లు

మనుబోలు: తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేశారు. మండలంలోని జట్ల కొండూరు సచివాలయం వద్ద ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన వలంటీర్లు మంగళవారం పవన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.

దిష్టిబొమ్మ దహనం



కోవూరు: పవన్ కళ్యాణ్ వలంటీర్లపై చేసిన తప్పుడు ఆరోపణలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. మండలంలోని పడుగుపాడు 2 సచివాలయ పరిధిలో మంగళవారం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరంజక ప్రభుత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్న వలంటీర్లను పవన్ కళ్యాణ్ అవమానకరంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జునరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, భాస్కరరెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

అన్నప్రసాదానికి రూ.50 వేలు వితరణ

ఇందుకూరుపేట: ప్రముఖ పుణ్యక్షేత్రం గంగపట్నం చాముండేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో అన్నప్రసాద వితరణకు నరసాపురం గ్రామానికి చెందిన గందం వెంకట శేషయ్య రూ.50 వేలు వితరణ చేశారు. భార్య చెంచులక్ష్మి జ్ఞాపకార్థం అందజేసిన ఈ నగదును దాత వెంకట శేషయ్య ఆలయ ఆవరణలో ఈఓ బండి శాంతయ్యకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది దండిగుంట శరత్ పాల్గొన్నారు.

కోటి కుంకుమార్చనపై సమీక్ష

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో ఈనెల 19 నుంచి 29వ తేదీ వరకు జరిగే కోటి కుంకుమార్చనపై అధికారులు, అర్చకులతో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు మంగళవారం దేవస్థాన ప్రాకార మండపంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 11 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. అన్ని మౌలిక వసతులను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నందకుమార్, రఘురామయ్య, కామేశ్వరి, శివకుమార్, కౌన్సలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో మొండి రోగాలకు చెక్



మాట్లాడుతున్న డాక్టర్ జగదీశ్వరి

మనుబోలు: ఆయుర్వేద చికిత్సా విధానంలో మొండి రోగాలను కూడా నయం చేయొచ్చని మడమనూరు ఆయుర్వేద వైద్యురాలు ఎ.జగదీశ్వరి అన్నారు. మడమనూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లోపతి చికిత్స విధానంలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని అయితే ఆయుర్వేదంలో ఉండవని తెలిపారు. వ్యాధి నయం అయ్యేందుకు ఎక్కువ సమయం తీసుకున్నా శాశ్వతంగా తగ్గుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతుబజార్ పరిశీలన

పొదలకూరు: పట్టణంలో మార్కెటింగ్ శాఖ ద్వారా నిర్మాణం పూర్తి చేసుకుంటున్న రైతుబజార్‌ను గుంటూరు ఆర్జేడీ కె.శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రైతుబజార్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్జేడీ వెంట ఏడీ అనితాకుమారి, డీఈ నారాయణరావు ఉన్నారు.

కొత్తవంగల్లుకు రూ.11.43 కోట్ల లబ్ధి

- పొదుపు మహిళలకు రుణాల చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ప్రసన్న



పొదుపు మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు: ఒక్క కొత్తవంగల్లు గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.11,43,76,256 లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కొత్తవంగల్లులో మంగళవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 84 వేల గడపలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పొదుపు మహిళలకు రూ.1.65 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క గ్రామానికి ఇంత పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరడం గతంలో ఎన్నడూ లేదన్నారు. గ్రామంలో ఓ ఇంటికి నాలుగేళ్లలో రూ.5.43 లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. లబ్ధి పొందిన వారిలో ఇతర పార్టీలకు చెందిన వారే మెండుగా ఉన్నారని చెప్పారు. మహిళలకు పెద్దపీట వేసి వారి ఆర్థిక ఉన్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో చేయూతనిస్తున్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరునే అందిస్తూ వారికి సమాజంలో సముచిత స్థానం కల్పిస్తున్నారని చెప్పారు. మహిళలకే సంక్షేమం అందించడం వల్ల ఆ నగదు సద్వినియోగం అవుతోందన్నారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, తహసీల్దార్, ఎంపీడీఓ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీటీసీ నంబూరి ప్రసాద్, సర్పంచ్ ఎ.సింధు, ఉప సర్పంచ్ చక్కా శైలజ, నాయకులు చక్కా మనోహర్‌బాబు, వేముల వెంకటేశ్వర్లు, శూలం హరిబాబు, మాల్యాద్రి, బొద్రయ్య, నవీన్, కుమార్, రామయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిమ్మయార్డులో షాపులకు వేలం

- ఆర్జేడీతో టీడీపీ నాయకుల వాగ్వాదం
- పోలీస్ జోక్యంతో సద్దుమణిగిన వివాదం

పొదలకూరు: సర్వేపల్లి నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పొదలకూరు ప్రభుత్వ నిమ్మమార్కెట్ యార్డులో మంగళవారం నిర్వహించిన దుకాణాల బహిరంగ వేలం పాటల్లో టీడీపీ నాయకులు మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ శ్రీనివాసరావుతో వాగ్వాదానికి దిగారు. వేలం పాటలు పారదర్శకంగా జరగడం లేదంటూ యార్డులో టీడీపీ సానుభూతిపరులైన వ్యాపారులతో కలిసి ఆర్జేడీతో గొడవకు దిగడంతో అధికారులు స్థానిక ఎస్సైకు సమాచారం అందించారు. వెంటనే ఎస్సై తన సిబ్బందితో యార్డుకు చేరుకుని ఏఎంసీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లిన వారిని బయటకు పంపించారు. దీంతో దుకాణాల వేలం పాటలు సజావుగా సాగాయి. ఈ సందర్భంగా ఆర్జేడీ కె.శ్రీనివాసరావు యార్డులో నిర్మించి ఖాళీగా ఉన్న మొత్తం 24 షాపులకు వేలం పాటలను నిర్వహించారు. ఇందుకోసం పాటల్లో పాల్గొనే వారు రూ.25 వేలు బ్యాంకు డీడీ సమర్పించి పాటల్లో పాల్గొన్నారు. మార్కెటింగ్ శాఖ నిబంధనల ప్రకారం అధికారులు యార్డులో ఉన్న 24 దుకాణాలకు బహిరంగ వేలం పాటలను నిర్వహించారు. వేలం పాటల్లో దుకాణానికి ప్రభుత్వం తరుపు నుంచి అధికారులు రూ.3,050 అద్దెను నిర్ణయించగా అధికంగా పాడుకున్న వారు దుకాణాలను దక్కించుకున్నారు. అయితే 5 షాపులకు మాత్రం సింగిల్ బిడ్ దాఖలు కావడంతో వారికే కేటాయించారు. ఈ వేలం పాటల్లో ఏఎంసీ చైర్మన్ పెదమల్లు రత్నమ్మ, మార్కెటింగ్ ఏడీ అనితాకుమారి, ఎం.శ్రీనివాసులు, కార్యదర్శి నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోవూరు నియోజకవర్గంలో టీడీపీ ఖాళీ

- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్న

కోవూరు: కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఖాళీ అయిపోతోందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు రాళ్లమిట్ట ప్రాంతంలో స్థానిక టీడీపీకి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కాకుముడి పద్మ, కోవూరు పంచాయతీ 10వ వార్డు సభ్యురాలు చిట్టమూరు కల్యాణి, గురుప్రసాద్‌తోపాటు వంద కుటుంబాల వారు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రసన్న మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలన చూసి తమతో కలిసి వస్తున్న టీడీపీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో బలంగా ఉన్న వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతం అవుతోందన్నారు. కరుడుగట్టిన టీడీపీ నాయకులందరూ ఆ పార్టీలో అనుసరిస్తున్న విధానాలతో ఇమడలేక ఒక్కొక్కరుగా పార్టీని వదిలి రావడం అభినందనీయమన్నారు.

వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

వలంటీర్లపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రసన్న అన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడాన్ని వీడి విజ్ఞతతో వ్యవహరిస్తూ మాట్లాడాలని హితవు పలికారు. పవన్ తన నోటిని అదుపులో పెట్టుకోకపోతే వలంటీర్ల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, కోవూరు, ఇందుకూరుపేట మండల కన్వీనర్లు సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, అనూప్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, చిరంజీవి, శ్రీధర్, విజయకుమార్, సర్పంచ్‌లు విజయమ్మ, లక్ష్మీకుమారి, వైఎస్సార్‌సీపీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.